# రూపాయి ఇవ్వరు.. మీ పెత్తనమేంది?

- యూజీసీ తీరును వ్యతిరేకిస్తున్నాం
- వర్సిటీల అటానమీని దెబ్బతీస్తే ఊరుకోం
- ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి



హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ యూనివర్సిటీలకు రూపాయి ఇవ్వకుండా రెగ్యులేషన్స్ పేరిట పెత్తనం చెలాయించడమేంటని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)ని ప్రశ్నించారు. మాసాబ్ ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్యాకల్టీ, వీసీల నియామకంపై యూజీసీ విడుదల చేసిన డ్రాఫ్ట్ మార్గదర్శకాలతో వర్సిటీల స్వతంత్రత (అటానమీ) దెబ్బతింటుందని తెలిపారు. యూజీసీ తీరును వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించారు. ఈ మార్గదర్శకాలు ప్రైవేటైజేషన్‌ను ప్రోత్సహిస్తున్నాయని, వీసీల నియామకాలు పూర్తిగా కేంద్రం చేతుల్లోకి వెళ్తాయని, బ్యూరోక్రాట్స్‌ను వీసీలుగా నియమించాలనుకోవడం సరికాదని పేర్కొన్నారు. యూజీసీ తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని, రాష్ట్ర వర్సిటీలను దెబ్బతీసేలా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. ఈ మార్గదర్శకాలతో జరిగే నష్టంపై ఓ నివేదికను తయారుచేసేందుకు కమిటీ వేశామని, ఈ నివేదిక రాగానే రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు. యూజీసీ మార్గదర్శకాలను కేరళ సహా పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని, త్వరలోనే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి యూజీసీకి లేఖరాస్తారని వెల్లడించారు. యూజీసీ తీరుపై, మార్గదర్శకాలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ లేఖలు రాయాలని వర్సిటీలను ఆయన కోరారు. ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్లు ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, ఇటికాల పురుషోత్తం, మండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్ పాల్గొన్నారు.

# యూజీసీ కొత్త నిబంధనలను వ్యతిరేకిస్తున్నాం

## రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

ఈనాడు, హైదరాబాద్: విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల నియామకాలు, పదోన్నతులు, ఉపకులపతుల ఎంపిక తదితర అంశాలపై యూజీసీ జారీచేసిన ముసాయిదాను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. సోమవారం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉపాధ్యక్షుడు ఆచార్య పురుషోత్తం, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వర్సిటీల వీసీల నియామకాన్ని కేంద్రం తన చేతుల్లోకి తీసుకోవడం తగదన్నారు. 90 శాతానికిపైగా బడ్జెట్ ఇచ్చే రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా ఉపకులపతులను ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఆచార్యుడిగా పదేళ్ల సర్వీస్ కూడా లేకుండా ఏ రంగంలోని వారినైనా నియమించేలా నిబంధనలు మార్చడం సరికాదన్నారు. పదోన్నతులకు కేర్ జర్నళ్లలో పరిశోధనా వ్యాసాలు ప్రచురించాలని గతంలో చెప్పి... ఇప్పుడు దాన్ని ఎత్తివేశారని విమర్శించారు. వీటిపై అధ్యయనం త్వరలో సీఎం రేవంత్‌రెడ్డికి నివేదిక అందజేస్తామన్నారు. అన్ని వర్సిటీలు యూజీసీ నిబంధనలతో విభేదించాలని ఉపాధ్యక్షుడు ఆచార్య పురుషోత్తం కోరారు.

# TG slams new UGC orders, demands varsities' autonomy

MRITTIKA BANERJEE | DC
HYDERABAD, JAN. 27

Chairman of the Telangana State Council of Higher Education Balakista Reddy on Monday expressed concerns at the 25 regulations of the University Grants Commission's (UGC).

These have been criticised by Telangana, Kerala, and Tamil Nadu. He said that these rules, in their current form, appear to reduce the autonomy of universities and weaken the role of state governments in higher education.

"The Chief Ministers of Kerala and Tamil Nadu have already voiced their objections, while stressing the need to safeguard a university's independence and upholding federal principles. Chief Minister A. Revanth Reddy shares these concerns and is engaging with other states to form a collective approach," Reddy said at a press conference here.

One of the main issues that was discussed was the appointment of vice-chancellors. Reddy explained that the current system gives governors, who are nominated by the Centre, almost complete authority in these decisions and leaves states with little involvement.

"Governors, being political appointees, should not have absolute control over decisions that impact the future of universities. A better balance needs to be struck between the roles of governors, the judiciary, and state governments," he said.

Reddy cited the example of Nalsar University about the extent academic freedom can achieve. "Nalsar operates independently, follows the Bar Council syllabus, and avoids political interference. It shows how autonomy allows institutions to flourish. Unfortunately, the new regulations seem to take away the state's voice in such matters," he said.

He also addressed the National Education Policy (NEP), which has been another area of contention.

While the policy brings some changes that could improve transparency and benefit students, Reddy noted that certain provisions appear to overstep into areas that should remain under state control.

He added that Telangana, along with Kerala and Tamil Nadu, had submitted detailed reports and written objections to the UGC.

These documents call for protecting the independence of academic institutions and minimising political interference.

Reddy opined that changes aimed at improving education are welcome, but they should not come at the cost of state control or the autonomy of universities.

# సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: రెక్టార్

కూకట్‌పల్లి: ఎప్పటికప్పుడు అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జేఎన్‌టీయూహెచ్, సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సంయుక్తాధ్వర్యంలో వర్సిటీ ఆడిటోరియంలో 'డిజిటల్ సిస్టమ్ డిజైన్ యూజింగ్ కెడెన్స్ టూల్స్'పై నిర్వహించిన కార్యశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి సీఎంఆర్ కళాశాల ప్రిన్సిపల్ రమణ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు

## ప్రైవేటీకరణను ప్రోత్సహించేలా
# యూజీసీ గైడ్ లైన్స్

- వీసీల నియామకం కేంద్రం చేతిలోకి వెళ్తుంది: బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, వెలుగు:** యూజీసీ డ్రాఫ్ట్ గైడ్ లైన్స్... ప్రైవేటైజేషన్ ను ప్రోత్సహించేలా ఉందని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. వర్సిటీల్లో ఖాళీల భర్తీపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తామని, ఒకట్రెండు రోజుల్లో మిగిలిన వర్సిటీల వీసీల నియామకం ఉంటుందని తెలిపారు. సోమవారం మాసబ్ ట్యాంక్ లోని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. "యూజీసీ తీసుకొచ్చిన గైడ్ లైన్స్ తో వీసీల నియామకం కేంద్రం చేతుల్లోకి వెళ్లిపోతుంది., వీసీలుగా బ్యూరోక్రాట్స్ ను నియమించాలని అనుకోవడం కరెక్ట్ కాదు. వర్సిటీలు ఇండిపెండెంట్ గా ఉండాలి. యూజీసీ డ్రాఫ్ట్ గైడ్ లైన్స్ పై కమిటీ వేస్తున్నాం. అది ఇచ్చే రిపోర్ట్ పై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటది. తన అభిప్రాయాన్ని కేంద్రానికి పంపిస్తది. అయితే, మేం యూజీసీ గైడ్ లైన్స్ ను పూర్తిగా వ్యతిరేకించడం లేదు"అని బాలకిష్టారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అటానమీకి భంగం కలగకూడదని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి యూజీ కోర్సుల్లో కొత్త సిలబస్ ప్రవేశపెడతామన్నారు.

# యూజీసీ ప్రతిపాదనలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

## ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన ముసాయిదా ప్రతిపాదనలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీసీ నియామకాలతోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించి యూజీసీ కొత్తగా రూపొందించిన ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు ఒక్క రూపాయి యూజీసీ ఇవ్వడం లేదన్నారు. కానీ మార్గదర్శకాలా పేరుతో పెత్తనం చెలాయిస్తోందని విమర్శించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వీసీల నియామకంపై యూజీసీ ప్రతిపాదనలతో విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తి దెబ్బతింటుందని అన్నారు. ఈ ప్రతిపాదనలతో వీసీ నియామకం పూర్తిగా కేంద్రం చేతుల్లోకి పోతుందని విమర్శించారు. ఈ ప్రతిపాదనల వల్ల కలిగే నష్టంపై నివేదికను రూపొందించేందుకు నిపుణులతో కమిటీ వేశామని వివరించారు. ఆ నివేదిక రాగానే రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. యూజీసీ ప్రతిపాదనలను కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున యూజీసీకి లేఖ రాస్తారని అన్నారు. యూజీసీ తీరుపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ కేంద్రానికి లేఖలు రాయాలంటూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు చెప్తామన్నారు. యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు అమల్లోకి వస్తే వర్సిటీల్లో వీసీల నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి అధికారం ఉండబోదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం ఎవరినైనా నియమించొచ్చనీ, ప్రొఫెసర్లు కూడా కానవసరం లేదని చెప్పారు. గ్రాడ్యుయేషన్, పీజీలో ఏ సబ్జెక్టు చదివినా నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశముందనీ, ఇది సరైంది కాదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సబ్జెక్టుతో కూడిన బోధన అందబోదని ఆందోళన వ్యక్తం చేశారు. డిగ్రీలో సిలబస్ మార్పు కోసం ఇప్పటికే రెండు, మూడు సార్లు సమావేశాలను నిర్వహించామని వివరించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి సిలబస్‌ను పూర్తి చేసి విశ్వవిద్యాలయాలకు పంపిస్తామని అన్నారు. పరిశ్రమలు, మార్కెట్ అవసరాలు, విద్యార్థులకు ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని సిలబస్‌ను రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హతలు లేకున్నా అధ్యాపకుల నియామకం

## ఫ్యాకల్టీ నాణ్యతపై ప్రభావం
## యూజీసీ తాజా నిబంధనలపై విద్యావేత్తల ఆగ్రహం



న్యూఢిల్లీ : పీహెచ్‌డీ డిగ్రీ లేకపోయినా, జాతీయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించకపోయినా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కొన్ని పాఠ్యాంశాలను బోధించడానికి అధ్యాపకులను నియమించుకునేందుకు యూజీసీ అనుమతిస్తోంది. టెక్నాలజీ, యోగా, నాటకం, సంగీతం, కళలు, విజువల్ ఆర్ట్స్‌తో పాటు శిల్పం వంటి ఇతర సంప్రదాయ భారతీయ కళా రూపాలకు సంబంధించిన పాఠ్యాంశాలను బోధించే అధ్యాపకులకు పీహెచ్‌డీ, నెట్ వంటి అర్హతలు అవసరం లేదంటూ యూజీసీ తాజాగా ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. వీటిపై ఫిబ్రవరి ఐదవ తేదీ లోగా అభిప్రాయాలు తెలియజేయాలని యూనివర్సిటీ సీనియర్ అధికారులను కోరింది. ముసాయిదా నిబంధనల ప్రకారం అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను నియమిం చాలంటే అభ్యర్థికి పీహెచ్‌డీ డిగ్రీ కానీ లేదా నెట్ పరీక్ష ఉత్తీర్ణత కానీ అవసరం. అయితే కళలకు సంబంధించిన ఫ్యాకల్టీ నియామకానికి ఈ సూత్రం వర్తించదు. అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు ఐదు సంవత్సరాల వృత్తి నైపుణ్యం ఉంటే సరిపోతుంది. రాష్ట్ర లేదా జాతీయ స్థాయిలో వారు వృత్తిపరంగా మంచి విజయాలు సాధించి ఉండాలి. థియరీపై పరిజ్ఞానం అవసరం. ఇంజినీరింగ్, టెక్నాలజీ సబ్జెక్టుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులు కావాలంటే కనీసం 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఉండాలి. దీనితో పాటు ఏఐసీటీఈ నిర్దేశించిన నియామక నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. అయితే పీహెచ్‌డీ డిగ్రీ లేదా నెట్ అర్హత లేకుండా అభ్యర్థులను నియమించడం ఫ్యాకల్టీ నాణ్యతపై ప్రభావం చూపుతుందని గౌహతిలోని కాటన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రమేష్ చంద్ర దేకా అభిప్రాయపడ్డారు. పీహెచ్‌డీ లేని అభ్యర్థుల ఎంపిక కోసం జాతీయ లేదా రాష్ట్ర స్థాయిలో ప్రవేశ పరీక్ష నిర్వహించాలని ఆయన సూచించారు. ఏ సబ్జెక్టును బోధించే వారికైనా జాతీయ స్థాయి నెట్ లేదా రాష్ట్ర స్థాయి స్లెట్ లేదా పీహెచ్‌డీ డిగ్రీ కనీస అర్హతగా ఉండాలని ఆయన చెప్పారు. పేరున్న విదేశీ విశ్వవిద్యాలయాల్లో సీనియర్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు బోధించే వారికి పీహెచ్‌డీ అవసరమేనని జేఎన్‌యూ మాజీ ప్రొఫెసర్ రాజీవ్ కుమార్ తెలిపారు.

నెట్ అర్హత పీహెచ్‌డీ డిగ్రీకి ప్రత్యామ్నాయం కాబోదని, సరైన ఫ్యాకల్టీని నియమించుకోవాలంటే పీహెచ్‌డీ తప్పనిసరి అని ఆయన అన్నారు. కాగా యూజీసీ నిర్ణయాన్ని ఆంధ్ర యూని వర్సిటీ ఆంగ్ల విభాగం అధిపతి ఎస్.ప్రసన్న శ్రీ సమర్థించారు.

2021 నుంచి యూనివర్సిటీల్లో ఫ్యాకల్టీని నియమించాలంటే పీహెచ్‌డీ డిగ్రీ తప్పనిసరి అని 2018లోనే యూజీసీ ఓ నిబంధన తీసుకొచ్చిందని, అయితే అది ఇప్పుడు అమలు కావడం లేదని హిస్సార్‌లోని గురు జంబేశ్వర్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ఆర్కే చౌహాన్ గుర్తు చేశారు. 'గతంలో కొన్ని కారణాలతో పీహెచ్‌డీ లేదా నెట్‌ను తప్పనిసరి చేసి ఉండకపోతే దానిని యూజీసీ సమీక్షించాలి. ఆ కారణాలు ఇప్పటికీ వర్తిస్తాయా లేదా అనే విషయాన్ని పరిశీలించాలి' అని ఆయన అన్నారు. ఒకటి రెండు దశాబ్దాల క్రితం కొన్ని సబ్జెక్టుల్ని బోధించడానికి నెట్ అర్హత లేదా పీహెచ్‌డీ డిగ్రీ ఉన్న అభ్యర్థులు తగిన సంఖ్యలో ఉండి ఉండకపోవచ్చునని, అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, కాబట్టి పాత నిబంధనలనే పట్టుకొని వేళ్లాడటం సరికాదని ఆయన చెప్పారు.

# యూజీసీ మార్గదర్శకాలు సరికాదు

## దీనిపై లేఖ రాస్తాం: ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రాల్లోని వర్సిటీలను తమ గుప్పిట్లోకి తీసుకునేలా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన ముసాయిదా మార్గదర్శకాలను వ్యతిరేకిస్తున్నట్టు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించడం రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. యూజీసీ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తూ లేఖ రాయబోతున్నామని తెలిపారు. యూజీసీ తీరుతో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందన్నారు. ఫెడరల్ వ్యవస్థలో ప్రతి రాష్ట్రానికి, యూనివర్సిటీకి స్వేచ్ఛ ఉండాలని తెలిపారు.

# ప్రైవేటు వర్సిటీలను ప్రోత్సహించేలా ఉన్నాయ్

## యూజీసీ మార్గదర్శకాలపై ఉన్నత విద్యా మండలి నివేదిక

హైదరాబాద్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాల్లో సంస్కరణల కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన కొత్త మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి చెప్పారు. ఈ మార్గదర్శకాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఈ విధానం ప్రైవేట్ వర్సిటీలను ప్రోత్సహించేలా ఉందన్నారు. వీసీలుగా ఉన్నతాధికారులను నియమించే విధంగా ఈ చర్యలు ఉన్నాయని స్పష్టం చేశారు. యూనివర్సిటీల్లో వీసీల నియామకం, ప్రొఫెసర్ల నియామకాల్లో పలు మార్పులను తీసుకొస్తూ యూజీసీ కొత్త మార్గదర్శకాల ముసాయిదాను రూపొందించిన విషయం తెలిసిందే. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి ఈ అంశంపై స్పందించారు. యూజీసీ ప్రతిపాదించిన మార్గదర్శకాలపై అధ్యయనానికి కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ గుర్తించిన అంశాల ఆధారంగా ప్రభుత్వానికి ప్రత్యేక నివేదికను సమర్పించామని ఆయన చెప్పారు. ఈ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తున్నట్లు నివేదికలోనూ పేర్కొన్నామన్నారు. ఈ మార్గదర్శకాలు అమల్లోకి వస్తే.. రాష్ట్రంలోని ప్రభుత్వ వర్సిటీలు దెబ్బతింటాయన్నారు. యూజీసీ మార్గదర్శకాలను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా, ఫిబ్రవరి 15లోపు రాష్ట్రంలోని అన్ని వర్సిటీల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు బాలకిష్టారెడ్డి చెప్పారు. వర్సిటీ నోడల్, సెక్టోరియల్ అధికారులతో సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రైవేట్, ప్రభుత్వ వర్సిటీలు ఈ డేటాబేస్‌లోకి రావాలని సూచించారు. దేశంలోని అన్ని వర్సిటీలు ఈ డేటాబేస్‌లోకి వస్తున్నాయని చెప్పారు.

# TGCHE opposes UGC Draft Regulations, says it 'derails autonomy of universities'

**The Hindu Bureau**
HYDERABAD

The Telangana Council of Higher Education (TGCHE) has formed a committee to scrutinise and suggest the government on the contents of the Draft UGC Regulations, 2025, which are preliminarily understood by the government as 'usurping State rights and an attack on the Constitution'.

TGCHE chairman V. Balakishta Reddy said, "The Centre is promoting the draft with three goals – increasing transparency, improving quality in higher education institutions and for alignment with National Education Policy. But this wholly undermines the autonomy of universities and the Centre-State relations."

Addressing the press, Mr. Reddy along with his core team, disclosed the objections in the Draft. Its full report will be submitted to the government soon. According to the Telangana Council of Higher Education officials, the Draft UGC (Minimum Qualifications for Appointment and Promotion of Teachers and Academic Staff in Universities and Colleges and measures for the Maintenance of Standards in Higher Education) Regulations 2025, with respect to the State government, has three major problems – recruitment, promotions and the appointment of the Vice Chancellor.

"There is increased centralisation of roles and scope for backdoor entry. There is no role of the State government in appointment of the Vice Chancellor. While an academician with at least 10 years as a professor at a university can become a VC, the Draft allows any individual from industry, public policy and administration, and not necessarily academics, to become a VC," the officials said, explaining more features like publications, appointments and promotions.

TGCHE Vice Chairman E. Purushotam, expressing his strong opposition, went ahead and called out student unions, university students, officials and representatives to protest against the Draft.

Minister of Education Dharmendra Pradhan released the Draft Regulations on January 6 and objections can be registered by the State till February 6.

Meanwhile, the Karnataka government has decided to conduct a conclave with Ministers of Higher Education of all opposing States on February 5 and a joint resolution opposing the Draft will be passed.

# జేఎన్‌టీయూహెచ్ ఆచార్యుడే కొత్త వీసీ?

## ముగిసిన సెర్చ్ కమిటీ సమావేశం

ఈనాడు, హైదరాబాద్: జేఎన్‌టీయూహెచ్ నూతన ఉపకులపతి(వీసీ)గా ఈ సారి అదే వర్సిటీకి చెందిన ఆచార్యుడు నియమితులయ్యే అవకాశముందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో జేఎన్‌టీయూహెచ్ సెర్చ్ కమిటీ సమావేశం జరిగింది. పలువురి పేర్లను ఈ సందర్భంగా కమిటీ పరిశీలించింది. చివరికి ముగ్గురి పేర్లను వర్సిటీ చాన్స్‌లర్ అయిన గవర్నర్ ఆమోదం కోసం పంపనున్నారు. 2008 తర్వాత ఈ వర్సిటీకి నియమితులైన వీసీలు అందరూ ఓయూ నుంచి వచ్చిన వారే. దీంతో తమ వర్సిటీ ఆచార్యులనే ఉపకులపతిగా నియమించాలని జేఎన్‌టీయూ ప్రొఫెసర్లు ఎంతోకాలంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సెర్చ్ కమిటీ గుర్తించిన ముగ్గురిలో ఒకరిద్దరు జేఎన్‌టీయూహెచ్ వారు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వర్సిటీ వారు వద్దనుకుంటే ఎన్ఐటీ ప్రొఫెసర్ వీసీగా నియమితులయ్యే అవకాశముందని సమాచారం. మరోవైపు గతంలో జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్స్‌లర్‌గా పని చేసిన వ్యక్తి పేరునే మళ్లీ పరిశీలించాలని కమిటీ సభ్యుడు ఒకరు పట్టుబట్టినట్లు తెలిసింది. పలు ఆరోపణలు ఉన్న ఆయనపై గతంలో సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తంచేశారు.

# యూజీసీ గైడ్‌లైన్స్‌ను వ్యతిరేకిస్తున్నాం

- వీసీల నియామకంలో మరింత పారదర్శక విధానం అవసరం
- పర్యవేక్షణ, విధివిధానాల అధ్యయనానికి కమిటీ
- త్వరలో ప్రభుత్వానికి నివేదిక
- ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి



**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో** : రాష్ట్ర ప్రభుత్వానికి అధీనంలో ఉన్న వైస్ ఛాన్స్‌లర్ల నియామక విధానాన్ని మార్చాలన్న కేంద్ర ప్రభుత్వం సరైనది కాదని, తాజాగా యూజీసీ రూపొందించిన గైడ్‌లైన్స్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. వీసీల నియామకంలో యూజీసీ గైడ్‌లైన్స్‌పై సోమవారం వివిధ విభాగాల అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యూజీసీ గైడ్‌లైన్స్ ఉన్నత విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసేవిగా ఉన్నాయన్నారు. వీసీలుగా బ్యూరోక్రాట్స్‌ను నియమించాలనుకోవడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. యూజీసీ గైడ్‌లైన్స్.. ప్రైవేటైజేషన్‌ను ప్రోత్సహించేలా ఉన్నాయని విమర్శించారు. "యూజీసీ గైడ్‌లైన్స్ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయి. రాష్ట్ర యూనివర్సిటీలను దెబ్బతీసేలా కేంద్రం నిర్ణయాలున్నాయి. వర్సిటీలు స్వతంత్రంగా ఉండాలి. ఈ అంశంపై మేం ఒక కమిటీ వేసుకున్నాం. కమిటీ ఇచ్చే రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తాం. వర్సిటీల్లో ఖాళీల భర్తీపై త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం" అని బాలకృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్రాల పరిధిలోని విశ్వవిద్యాలయాల మార్గదర్శకాల్లో మార్పులు చేస్తామంటూ యూజీసీ రాష్ట్రాలకు ప్రతిపాదనలు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ వివరాల ప్రకారం వీసీలను నియమించే అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి సంక్రమిస్తాయని పేర్కొన్నారు. యూజీసీ మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు. రాష్ట్రాల అధీనంలో నిర్వహించేయూనివర్సిటీలను దెబ్బతీసేలా కేంద్రం నిర్ణయాలున్నాయని విమర్శించారు. యూనివర్సిటీలు స్వతంత్రంగా ఉండాలన్న ఆయన.. ఈ అంశంపై ఓ కమిటీని వేసినట్లు తెలిపారు. కమిటీ ఇచ్చే నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఖాళీల భర్తీపై త్వరలో ప్రభుత్వ నివేదిక ఛైర్మన్ పేర్కొన్నారు. "ప్రస్తుతం ఉన్నత విద్యాసంస్థల్లో ప్రొఫెసర్లుగా పదేళ్ల అనుభవం, పాలనా సామర్థ్యంతో పాటు విషయ పరిజ్ఞానం తదితర అర్హతలు ఉన్న వారిని వీసీలుగా నియమిస్తూ వస్తున్నారు.